## శాంతినికేతన్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా



బాలానగర్, జూన్ 21 : శాంతినికేతన్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఓల్డ్‌బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శనివారం డ్యాయల్ పరిధిలోని శాంతినికేతన్ కాలనీలో రూ.18లక్షల నిధులతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్రె జంగయ్య, మేకల హరినాథ్, పిట్ల రాజు ముదిరాజ్, ఉమా, ఎల్లయ్య, ప్రదీప్, శ్రీధర్ యాదవ్, నరసింహ, శ్రీను, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కార్మికుల అడ్డా ఏర్పాటు చేయాలి

జగద్గిరిగుట్ట, జూన్ 21: తొలగించిన భవన నిర్మాణ కార్మికుల అడ్డాను ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ నేతలు కోరారు. రోడ్డు విస్తరణలో కారణంగా ఇటీవల షాపూర్‌నగర్‌లోని అడ్డా తొలగించారు. దీంతో నేతలు శనివారం ఉప కమిషనర్ నరసింహకు వినతిపత్రం ఇచ్చారు. సుమారు 500మంది ఉపాధి పోతోందన్నారు. మరోచోట అడ్డాతోపాటు రూ.5భోజనం కొనసాగించాలన్నారు. అమర్, ఐలయ్య, జనార్దన్, యాదగిరి పాల్గొన్నారు.



## ఎంఎల్ఆర్ఐటీ కళాశాలకు సీఎస్ఐ అవార్డులు

దుండిగల్, జూన్ 21: కంప్యూటర్ సైన్స్ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ వార్షిక ఎక్సలెన్స్ అవార్డ్స్ –2025 కార్యక్రమాన్ని ఘట్కేసర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇంజినీరింగ్ కళాశాలలకు సీఎస్ఐ అవార్డులను అందజేశారు. ఈ సంవత్సరానికి గాను ఎంఎల్ఆర్ఐటీ కళాశాల మూడు అవార్డులను దక్కించుకున్నది. అత్యధిక విద్యార్థుల సంఖ్య కలిగిన విద్యాసంస్థ కు గాను ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాసరావుకు అవార్డు లభించగా, ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అవార్డును సీఎస్ఈ విభాగాధిపతి డా.ఎ. బలరాం అందుకున్నారు. అత్యుత్తమ సీఎస్ఐ ఫ్యాకల్టీ వలంటీర్ అవార్డు కళాశాల అధ్యాపకురాలు వేదవిద్యకు దక్కింది.కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, డైరెక్టర్ ధీరెన్ రెడ్డి, అనుశ్రేయా రెడ్డి, కోశాధికారి మర్రి మమతా రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేశారు .

## సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డే



దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్లేస్‌మెంట్‌డే జరిగింది. 60+MNCSలలో 1182 మంది విద్యార్థులకు ఆఫర్లు వచ్చాయి. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే ప్లేస్‌మెంట్ రికార్డును సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను,కళాశాల అధ్యాపకులను అభినందించారు. గౌరవ అతిథులు ప్లేస్డ్ విద్యార్థులందరినీ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, ప్రిన్సిపల్ డా.సంతోష్ కుమార్ పాత్ర, డైరెక్టర్ ఎం.రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్. రాజశేఖర్ యాదవ్, డైరెక్టర్ జి.జైకిషన్‌యాదవ్, ఎనర్జీ టెక్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్.కిశోర్ బొర్రా విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్, జూన్ 21

## నోటు పుస్తకాల పంపిణీ

బాలానగర్, జూన్ 21: తెలంగాణ ఉద్యమ నేత పాండు ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని బీడీఎల్ అడిషనల్ జనరల్ మైనర్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఫతేనగర్ భగత్‌సింగ్ పార్కులో తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నర్సింగరావు విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చెన్నయ్య, రామచంద్రయ్య, వెంకటదాస్, విజయకుమార్, నాయకులు సూరజ్‌కుమార్ తివారి, రాజు ముదిరాజ్, రమేశ్, భిక్షపతి స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జీడిమెట్ డివిజన్ సుచిత్రలో డెకథ్లాన్ వద్ద జరిగిన యోగా ఆసనాల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



యోగా డే వేడుకల్లో యోగాసనాలు వేస్తున్న కమాండెంట్, అధికారులు, సిబ్బంది

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు యోగాలో ఉత్సాహంగా పాల్గొని పలు ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల అధినేత మర్రి లక్ష్మణ్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

*- కుత్బు ల్లాపూర్/కూకట్‌పల్లి/శేరిలింగంపల్లి జోన్ బృందం, జూన్ 21*



యోగా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులతో ఎంఎల్ఆర్ విద్యాసంస్థల అధినేత మర్రి లక్ష్మణ్ రెడ్డి



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు చేస్తున్న నేతాజీ స్కూల్ విద్యార్థులు



సాయి విద్యానికేతన్ యోగా డేలో నిర్వాహకులు, విద్యార్థులు




మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్‌లో యోగాలో పాల్గొన్న విశ్వవిద్యాలయ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతిరెడ్డి, తదితరులు



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా, ఆసనాలు చేస్తున్న త్రివేణి పాఠశాల విద్యార్థులు



కేపీహెచ్‌బీ కాలనీ శ్రీలా పార్క్ పార్క్ ఫైల్‌లో యోగా దినోత్సవ వేడుకల్లో యువకులు, మహిళలు



కేపీహెచ్‌బీ కాలనీ మహిళా పార్కులో యోగా దినోత్సవం వేడుకల్లో మహిళలు




బాలానగర్ పీఎస్‌లో యోగా గురువు బాబురావును సత్కరిస్తున్న సీఐ నరసింహరాజు



శేరిలింగంపల్లి: కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో యోగాసనాలు వేస్తున్న వాకర్స్



శేరిలింగంపల్లి: గోల్డ్ క్రెస్ట్ పాఠశాలలో యోగా విన్యాసాలు



మాదాపూర్‌లో యోగా విన్యాసాలు

# జయశంకర్ సార్ సేవలు స్ఫూర్తిదాయకం

**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**


తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త జయశంకర్ సార్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బు ల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శనివారం పలు ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ప్రొ.జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. *- కుత్బు ల్లాపూర్/కూకట్‌పల్లి/శేరిలింగంపల్లి జోన్ బృందం, జూన్ 21*



బాలాజీనగర్ డివిజన్‌లో జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు



ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా



జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, తదితరులు




బాలానగర్ వినాయకనగర్‌లో జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

## విద్యార్థులు కోర్ ఇంజినీరింగ్ కోర్సులపై అవగాహన పెంచుకోవాలి

**ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి**





అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలకృష్ణారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 21: విద్యార్థులు కేవలం అభ్యాసకులు కారని, భారతదేశ, ప్రపంచ భవిష్యత్తు అని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో తెలంగాణ కౌన్సిల్ ఫర్ అయ్యర్ ఎడ్యుకేషన్, జేఎన్టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో టీజీ ఎఫ్‌సెట్ 2025పై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి, యూనివర్సిటీ వైస్ చాన్సలర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు హాజరై ప్రసంగించారు. కోర్ ఇంజినీరింగ్ బ్రాంచ్ లా ప్రాధాన్యతను తెలుసుకొని స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో విద్యార్థులు కీలకపాత్ర వహించాలన్నారు.విద్యార్థులు ఉద్యోగాలను అర్జించే వారిగా కాకుండా.. ఉద్యోగాలు సృష్టించే లా మారాలన్నారు. కార్యక్రమంలో టీజీసీహెచ్‌ఈ కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్, కళాశాల ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి, క్యాంప్ ఆఫీసర్ బి.శ్రీనివాస్,ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సరుకులు సరఫరా చేసినోడే దొంగ..

- మరో ముగ్గురితో కలిసి పథకం..
- నకిలీ గన్ చూపించి రూ.4 లక్షలు కొట్టేశాడు..
- నలుగురు నిందితులు అరెస్ట్



నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడిస్తున్న పేట్‌బషీరాబాద్ ఏసీపీ ఏసీ బాలగంగిరెడ్డి, పక్కన సీఐ విజయవర్ధన్ తదితరులు

కుత్బుల్లాపూర్, జూన్ 21: కొంపల్లిలో ఈనెల 11న లక్ష్మి కిరాణం, జనరల్ స్టోర్ యజమానిని గన్‌తో బెదిరించి నగదు బ్యాగుతో పరారైన నలుగురు దొంగలను పేట్ బషీరాబాద్ పోలీసులు శనివారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేట్ బషీరాబాద్ డివిజన్ ఏసీపీ బాల గంగిరెడ్డి వివరాలు వెల్లడించారు. కొంపల్లిలో లక్ష్మి కిరాణా షాపును సాయిబాబా నిర్వహిస్తున్నాడు. కాగా.. రాజస్థాన్‌కు చెందిన మహేందర్ ఖాన్ అలియాస్ వినోద్ ( 27) నగరానికి వలస వచ్చి జామా మసీద్ దగ్గర, రోడామేస్త్రీ నగర్, షాపూర్, జీడిమెట్లలో ఉంటూ స్థానికంగా ఉన్న కిరాణా జనరల్‌స్టోర్‌లకు నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తుంటాడు. ఈ క్రమంలో కొంపల్లిలోని లక్ష్మి కిరాణా జనరల్ స్టోర్ యజమాని ప్రతి రోజు రాత్రి 10:30 గంటలకు షాప్‌మూసివేసి డబ్బుల బ్యాగుతో వెళ్తుండడాన్ని గమనించాడు. అయితే.. ఆ డబ్బులను ఎలాగైనా కొట్టేయాలని పథకం పన్నాడు. ఇందుకు అక్కడే ఉంటున్న రాజస్థాన్‌కు చెందిన దీపక్ అశోక్ పవార్ అలియాస్ దినేశ్ ( 24 ), రుస్తుమ్ ఖాన్ అలియాస్ రుస్తుమ్ (25), రాహుల్ ఖాన్(24)లను కలుపుకున్నాడు. ఈ నెల 11న రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఆ నలుగురు నకిలీ గన్‌తో మూస్కులు ధరించి బైక్‌పై వచ్చి షాపు యజమాని సాయిబాబాను బెదిరించి రూ.4లక్షల డబ్బుల బ్యాగ్‌తో పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. క్రైమ్, సీసీఎస్, ఎస్ఓటీ విభాగాల పోలీసులు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల్లో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగలు దొరికారు. ఆ నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రెండు యాక్టివాలు, లైటర్ పిస్టల్, 4 మొబైల్ ఫోన్‌లు, రూ. 71,180 నగదును సీజ్ చేశారు. సమావేశంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ తో పాటు సీసీఎస్, క్రైమ్, ఎస్ఓటీ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి



జీడిమెట్ల, జూన్ 21: అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం సుభాష్ నగర్ డివిజన్ సూరారం మార్కెట్ రోడ్‌లోని శ్రీవిజయదుర్గా సమేత బంగారు మైసమ్మ దేవాలయం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై అమ్మవారికి పూజలు చేశారు. డివిజన్ కార్పొరేటర్లు హేమలత సురేశ్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఆఫీసర్ ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, దేవాలయ చైర్మన్ వెంకటస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారాసింగ్, కావలి రవి, వేణు ముదిరాజ్, గట్టు అశోక్, చెక్క సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### శక్తి స్వరూపిణి విజయదుర్గ అమ్మవారు ...

దుండిగల్, జూన్ 21:సూరారం మార్కెట్ రోడ్‌లోని శ్రీవిజయ దుర్గా సమేత బంగారు మైసమ్మ దేవాలయం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన విజయదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుంన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు హేమలత సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని నిర్మాణాలు కూల్చివేత

దుండిగల్, జూన్ 21: నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను దుండిగల్ మున్సిపల్ అధికారులు శనివారం కూల్చివేశారు. మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, గాగిల్లాపూర్‌లో బ్రహ్మయ్య అనే వ్యక్తి సువర్ణ భూమి వెంచర్ పేరుతో 5 అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నాడు. ఒక్కొక్క అపార్ట్మెంట్ కోసం మున్సిపాలిటీ నుంచి స్టిల్టు+2 అంతస్తులకు నిర్మాణ అనుమతులను తీసుకున్నాడు. అయితే పార్కింగ్ కోసం వినియోగించాల్సిన స్టిల్టు(గ్రౌండ్ ఫ్లోర్) స్థలంలోనూ గదులు నిర్మిస్తుండటంతో మున్సిపల్ అధికారులకు స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో మున్సిపల్ అధికారులు,సిబ్బంది స్టిల్టు స్థలంలో నిర్మించిన గదులను శనివారం కూల్చివేశారు. అయితే అనుమతుల విషయంలోనూ గందరగోళం ఉన్నట్లు తెలుస్తున్నది. సదర్ అపార్ట్మెంట్‌లకు వెళ్లేందుకు దారి కూడా సరిగ్గా లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

## మిల్లెట్స్ శరీర ఆరోగ్యానికి మేలు



మిల్లెట్ ఉద్యమి భారత్ 2025 లో పాల్గొన్న పలువురు

మాదాపూర్, జూన్ 21:మిల్లెట్స్‌తో శరీర ఆరోగ్యం మెరుగుపడుతుందని మిల్లెట్స్ నేషనల్ మీడియా పోర్టల్ చైర్మన్ ప్రసన్న శ్రీనివాస్ శరకణం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మాదాపూర్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో మిల్లెట్ ఉద్యమి భారత్ 2025 పేరిట 5 రోజుల పాటు జాతీయస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. మిల్లెట్స్ శరీర ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయన్నారు. ఇందులో ఒడిశా నుంచి వ్యవసాయశాఖ అధికారి తపస్ చంద్రరాయ్ రైతులకు మిల్లెట్ సాగుపై శాస్త్రీయ శిక్షణ ఇస్తున్నారని, జైపూర్ నుంచి జగన్నాథ్ చిన్నారి మిల్లెట్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల తయారీలో నైపుణ్యాన్ని పంచుతున్నారని, ఐఐఎంఆర్ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్)లో రెండురోజుల శిక్షణను ఇచ్చేవారని తెలిపారు. రైతులు, తయారీదారులు, డైటీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు విచ్చేసినట్లు తెలిపారు. www.millets.news అనే మిల్లెట్స్ నేషనల్ మీడియా పోర్టల్ ద్వారా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి దేశంలోని 25 రాష్ట్రాల నుంచి 140 మంది పాల్గొన్నారు.

## నేషనల్ మాస్టర్ గేమ్స్‌లో కండక్టర్ అంజలికి బంగారు పతకం



జీడిమెట్ల, జూన్ 21: ఉత్తరాకాండ్ డేహరాడూన్‌లో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన నేషనల్ మాస్టర్ గేమ్స్‌లో టీజీఎస్ ఆర్టీసీ సంస్థ తరపున జీడిమెట్ల డిపో ఆర్టీసీ కండక్టర్ ఎం.అంజలి పాల్గొని బంగారు పతకం సాధించారు. శనివారం జీడిమెట్ల డిపో మేనేజర్ కె.ఆంజనేయులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 18 ఏండ్లుగా విధులు నిర్వర్తిస్తూ టీజీఎస్ ఆర్టీసీ సంస్థ స్పోర్ట్స్ విభాగం తరపున దేశ విదేశాల్లో ఆర్చరీ స్పోర్ట్స్‌లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎన్నో బంగారు పతకాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులందరూ పాల్గొని కండక్టర్ అంజలిని అభినందించారు.

## హర్ష టయోటా మెగా యూస్డ్ కార్స్&ఎక్స్ఛేంజ్ మేళా



హర్ష టయోటా జూన్ 20 నుంచి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు 'మెగా యూస్డ్ కార్స్ &ఎక్స్ఛేంజ్ మేళా'ను నిర్వహిస్తున్నది. రామ్యా గ్రౌండ్స్, ఫేస్–3, కూకట్‌పల్లిలో రోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మేళా కొనసాగుతున్నది. ఈ మేళాలో అనేక బ్రాండ్లకు చెందిన వాడిన కార్లు, కొత్త కార్లు ప్రదర్శిస్తున్నారు. కార్లు కొనుగోలు చేసేవారు, విక్రయదారులు, ఎక్స్ఛేంజ్ చేసుకోవాలనుకునే వారందరికీ ఒకేచోట వేదికగా మారనున్నది. మేళాలో స్పాట్ బుకింగ్ చేసిన వారికి 1 గ్రాము బంగారు నాణెం, ఈవెంట్‌లో బుక్ చేసిన వాడిన కార్లకు ఉచిత టెఫ్లాన్ కోటింగ్, ఇంటీరియర్ క్లీనింగ్ సదుపాయాలు లభించనున్నాయి. *– సిటీబ్యూరో, జూన్ 21(నమస్తే తెలంగాణ)*



## టీగోల్ఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా డే

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీగోల్ఫ్ ఫౌండేషన్, స్టూడియో అనంత సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక గోల్ఫ్ టోర్నీని నిర్వహించారు. గచ్చిబౌలి బౌల్డర్‌హిల్స్ వేదికగా జరిగిన పోరులో రికార్డు స్థాయిలో 124 మంది గోల్ఫర్లు పోటీపడ్డారు. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన టోర్నీలో గ్రాస్ విన్నర్‌గా అనూజ్ మెహతా(73) విజేతగా నిలిచాడు. బెస్ట్ లేడీ గోల్ఫర్‌గా రతిక కేస్వని(79), మెంబర్ కేటగిరీ విన్నర్‌గా రాజశేఖర్(71), మిగతా విభాగాల్లో ప్రసాద్, జేపీ రెడ్డి టైటిళ్లు దక్కించుకున్నారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో స్టూడియో అనంత ఫౌండర్ చైతన్య, బౌల్డర్‌హిల్స్ సీఎఫ్‌వో మదుసూదన్, పాపిరెడ్డి, సాహిత్‌రెడ్డి, అజయ్ కృష్ణ, శ్రావంతి, మదుసూధన్‌రావు పాల్గొన్నారు. *– హైదరాబాద్, ఆట ప్రతినిధి*